సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
గురువారం 4 ఏప్రిల్ 2024
పేజీలు : 9


## రాముణ్ణి మొక్కుదాం...

# బీజేపీని తొక్కుదాం...

➧సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ముందుగా రూ.2లక్షల రుణమాఫీ చేయాలి ➧రంజిత్‌రెడ్డి,మహేందర్ రెడ్డిలకు నటనలో ఆస్కార్ అవార్డులు ఇవ్వొచ్చు ➧చేవెళ్ల పార్లమెంట్‌లో కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి ➧బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్03): రామున్ని మొక్కుదాం బిజెపిని తొక్కుదామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బుధవారం వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ అధ్యక్షతన వికారాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాముడిని వాడుకుని బిజెపి లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. రాముడు మాకు కూడా దేవుడని, అయోధ్యలోని రామాలయాన్ని అందరం కలిసి నిర్మాణం చేసుకున్నామని, బిజెపి పార్టీ మాత్రమే నిర్మాణం చేపట్ట లేదన్నారు. మోడీ హవా నడుస్తుందని చెప్పుకునే బిజెపి ఎన్నికల్లో తమ పార్టీ నాయకులకు చేర్చుకొని ఎందుకు టికెట్టు ఇస్తుందని ప్రశ్నించారు. మోడీ హవ నడిస్తే బిజెపి కార్యకర్తకి టికెట్ ఇచ్చి గెలిపించుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. మిగతా 3లో

## ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలు మధ్యాహ్నం బయటకు రావొద్దు

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్03):ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్న నేపద్యంలో మధ్యాహ్న సమయాల్లో ప్రజలు బయటకు రావద్దని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు.రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్న కారణంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని అన్నారు. మిగతా 3లో

### వికారాబాద్‌లో

## అనుమతులకు మించి నిర్మాణాలు

- వికారాబాద్‌లో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు - అనుమతులు ఒకలా.. నిర్మాణాలు మరోలా.. - చిన్నచిన్న ప్లాట్లలోనూ నాలుగైదు అంతస్తుల నిర్మాణాలు - మరో వైపు ప్రభుత్వ స్థలాలు కబ్జా..! -చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 03):

3 లో



## కరువుకు కారణాం బిఆర్ఎస్

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 30): తెలంగాణలో కరువు కావడానికి బిఆర్ఎస్ పార్టీ కారణామని రెవా న్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధ వారం తుక్కుగూడలో జనజతర సభకు జరుగుతుందన్న ఏర్పాట్లను ఐటి మంత్రి మంత్రి శ్రీధర్ బాబుతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఈ సభకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతల నుండి ప్రజలు తరలించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఏవిధంగా అశ్వీరదీచారో మరోసారి అదే విధంగా అశ్వీరదీస్తారని ధీమా వ్యక్త చేశారు.ఈ కార్య క్రమం లోప్రభుత్వ సల హాదారుడు వేం నరేందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి,కాంగ్రెస్ నాయకులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, కృష్ణారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి, అనితారెడ్డి, పారిజాత నర్సింహ్మారెడ్డి, సునితా ఆంధ్య నాయక్,మండల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ జరిగిన ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే సబితా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 03): శ్రీ సాయి కృపా నగర్ కాలనీలో నిన్న హెచ్టి లైన్ షార్ట్ సర్క్యూట్ సంబంధించిన ఇళ్లను పరిశీలించి వారిని పరామర్శించిన సబితా రెడ్డి. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ శ్రీ సాయి కృపా నగర్ లో మంగళవారం సాయంకాలం హెచ్ టి లైన్ షార్ట్ సర్క్యూట్ సంభవించి చాలా ఇళ్లల్లో విద్యుత్ కి సంబంధించిన పరికరాలు విద్యుత్ తగలబడడం వలన నష్టపోయిన వారి కుటుంబాలను స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సందర్శించి కాలనీవాసులను పరామర్శించినారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కాలనీవాసులను అడిగి తెలుసుకుని కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధించిన వారికి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎం దుర్గా,డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, బి ఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, బి ఆర్ఎస్ కార్యకర్తలు వివిధ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌పై కాంగ్రెస్ విధి విధానాలు ప్రకటించాలి

- ప్రజాపాలనలో త్రాగునీటి, కరెంటు కష్టాలేంటీ.?
- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03): అధికారంలోకి రాకముందు ఆరు నెలలకు ఒక్కసారైనా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ సందర్శన పేరుతో కాంగ్రెస్‌పార్టీ నానాయాగీ చేసిందని, అధికారంలోకి వచ్చి వంద రోజులు గడుస్తున్నా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ గురించి ఊసే ఎత్తడంలేదని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. షాద్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక నేతలు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. మిగతా 2లో

# కృత్రిమ విద్యుత్ కొరత సృష్టిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు



రెండు రోజుల నుంచి రాత్రి సమయంలో కరెంట్ తీయడం వల్ల కాలనీవాసులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రస్తుతం విద్యార్థులకు పరీక్షల సమయం కావడంతో విద్యుత్ లేకపోవడంతో టార్చ్‌లైట్ పెట్టుకొని చదువుకుంటున్న దృశ్యం

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 03) : విద్యుత్ శాఖ అధికారులు కృత్రిమ విద్యుత్ కొరత సృష్టిస్తున్నారని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మీడియా, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడ సుదాకర్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలు ప్రచారం నిర్వహించే సమయంలో కాంగ్రెస్ పార్టీని అప్రతిష్టపాలు చేయడానికి విద్యుత్ శాఖ అధికారులు కృత్రిమ కరెంట్ కొరతను సృష్టించి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. కావాలని రాత్రి సమయాల్లో గంటల కొద్ది కరెంట్‌ను తీసి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. దీంతో పాటు కనీసం కరెంట్ ఎందుకు తీశారని అడగడానికి కూడా ఏ ఒక్క అధికారి అందుబాటులో ఉండటం లేదని సూచించారు. ఇలా ఇష్టానుసారం కరెంట్ తీయడం వల్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కరెంట్ కోతలు ప్రారంభమైన విధంగా కుట్రలు చేస్తున్నారని అన్నారు. దీన్ని అలుసుగా తీసుకొని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కరెంట్ కోతలు ప్రారంభమయ్యాయని తాము పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఒక్క రోజు కూడా కరెంట్ పోలేదని అసత్య ప్రచారాలు చేస్తున్నారని చెప్పారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ పెద్దలు పరిగణనలోకి తీసుకొని విద్యార్థులకు పరీక్షల సమయం కావడంతో ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మీడియా, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడ సుదాకర్

# లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌పై కాంగ్రెస్ విధి విధానాలు ప్రకటించాలి

***మొదటిపేజీ తరువాయి...*** సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే 7 నియోజకవర్గాల పరిధిలో 8లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను నిర్మించాలన్నారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ విషయంలో కాంగ్రెస్ పార్టీ విధి విధానాలు ప్రకటించాలన్నారు. ఆరు గ్యారంటీలు అంటూ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి 100రోజులు గడుస్తున్నా నేటికీ పూర్తిస్థాయిలో ఆరు గ్యారంటీలను ఎందుకు అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలన అంటే త్రాగునీటి, కరెంటు కష్టాలేనా? అని ప్రశ్నించారు. మహాలక్ష్మి, గృహలక్ష్మి, రైతులకు రూ.12వేల భృతి, రూ.2లక్షల రుణమాఫీ, రూ.500లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను 100రోజులు గడుస్తున్నా ఎందుకు అమలు చేయడంలేదన్నారు. కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునగడంఖాయమని, దేశంలో మోడీ మానియా మొదలైందన్నారు. మోడీపై యువత, మహిళలు, సామాన్యులల్లో అపారమైన నమ్మకం ఉందన్నారు. మరోమారు దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, పాలమూరు పార్లమెంట్‌పై కాషాయ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో దేపల్లి అశోక్‌గౌడ్, కక్కునూరి వెంకటేష్‌గుప్త, వెంకటేష్, మశ్చలం మురళీ, వంశీ, భూషణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 03): మండంలోని కందుకూరు గ్రామంలోని నవభారత్ యూత్ ఆధ్వ ర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ 344 వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వ హిం చారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరిం చుకు న్నారు. కార్యక్రమంలో అధ్య క్షుడు మీగడి లక్ష్మణ్ ముది రాజ్, మాజీ అధ్యక్షుడు ఎడ్ల ఉదయ్ ముదిరాజ్, యూత్ ప్రధానకార్యదర్శి ముఖేష్, ఎడ్ల ప్రశాంత్ , ఎడ్ల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ శంకుస్థాపనకు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి ఆహ్వానం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 03): దేవాలయాల శంకుస్థాపనకు మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి కాంగ్రెస్ పార్టీ యువనాయకులు ఈర్లపల్లి శ్రీకాంత్ రెడ్డి బుధవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈసందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ...మండలంలోని అగర్‌మియాగూడ గ్రామంలో నూతనంగా నిర్మించే ప్రసన్నాంజనేయ స్వామి, బ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంకు శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం 6 గంటలకు గణపతి పూజ, 7 గంటలకు గోపూజ. 7:30 గంటలకు భూమి పూజ,శంకు పూజ, 7:43 గంటలకు శంకుస్థాపన జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

- ఆధార్ కార్డు. పట్టా పాస్ బుక్ బ్యాంక్ అకౌంట్ తప్పనిసరి
- మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్



యాచారం మేజర్ న్యూస్( ఏప్రిల్ 03): యాసింగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి సందీప్ కుమార్ డీసిఎంఎస్ ఆధ్వర్యంలో బుధవారం యాచారం లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం ఏ గ్రేడ్ 2203 రూపాయలు. సాధారణ ధాన్యానికి 2183 రూపాయలు ప్రభుత్వ మద్దతు ధర నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు తమ ధాన్యం ఉత్పత్తులను నాణ్యత ప్రమాణలు పాటిస్తూ కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచన చేశారు.తేమ 17%, చెత్తాతాలు 1% ,రంగు మారిన మొలకెత్తిన పురుగులు తిన్న ధాన్యం 5%, సాధారణ వాటికి 1%, పూర్తిగా తయారు కాని ముడుచుకుపోయిన ధాన్యానికి 3%, తక్కువ రకం మిశ్రమం ఏ గ్రేడ్ 6% నాణ్యత ప్రమాణాలు ఉంటాయని తెలియజేశారు. రైతులు కొనుగోలు కేంద్రానికి వచ్చేటప్పుడు ఆధార్ కార్డు పట్టా పాస్ పుస్తకం బ్యాంకు పుస్తకం సంబంధించిన జిరాసులతో తీసుకురావాలని తెలియజేశారు.

### వేసవిలో వీధికుక్కల నియంత్రణకు

## ప్రత్యేక చర్యలు : కమీషనర్ బి.సత్యనారాయణ రెడ్డి

### వీధి కుక్కల దాహార్తి తీర్చేందుకు నీటి కుండలు ఏర్పాటు



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (మార్చి3): వేసవిలో వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తుర్కయాంజాలు మున్సిపాలిటీ కమీషనర్ బి.సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో వీధి కుక్కలు డీహైడ్రేషన్ కు గురై చికాకుతో కరిచే ప్రమాదం ఉందన్నారు. వీధి కుక్కల దాహార్తిని తీర్చేందుకు మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేకంగా కుండలను తెప్పించి కుక్కల కోసం నీటిని ఉంచామన్నారు. వీధి కుక్కల నియంత్రణకు వ్యాక్సినేషన్, స్టిరిలైజేషన్ మాత్రమే పరిష్కారమని తెలిపారు. బ్లూక్రాస్ స్వచ్ఛంద సంస్థతో ఎం.ఓ. యూ కుదుర్చుకొని 1200 కుక్కలకు వ్యాక్సినేషన్, స్టిరిలైజేషన్ చేసినట్లు తెలిపారు. ప్రజలు వీధి కుక్కలతో జాగ్రత్తగా ఉండాలని, పిల్లలు కుక్కలను కొట్టడం, హింసించడం చేయొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, నాగేష్, ఇ.ఇ హరీష్, జవాన్లు సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - పార్టీ కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం - బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్



యాచారం మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 03): బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఈనెల 6న జండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ పిలువునిచ్చారు. బుధవారం బిజెపి పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు విస్తృఎత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి గెలువు కోసం ప్రతి ఒక్కరు కృఎషి చేయాలని కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆవిర్భావ దినోత్సవం ప్రతి ఒక్కరు ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరించాలని పిలువునిచ్చారు. ఈ సమావేశంలో గోకి కార్ రమేష్. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నడికుడి కృఎష్ణ. మాజీ ఉప సర్పంచ్ మేకల యాదగిరి రెడ్డి. గొల్లపల్లి జంగయ్య గౌడ్. పగడాల శ్రీశైలం. వుప్పాల శాంతి కుమార్. మాజీ సర్పంచ్ రాయి కంటి విజయ్ కుమార్. గొల్లపల్లి శ్రీధర్ గౌడ్. శైలజ రెడ్డి .బొడ్డు బాషయ్య. పాండు చారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ ఆలయం పునర్నిర్మాణం జరుగునా????



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్03):శ్రీరామరక్ష సర్వజగద్రక్ష అని అంటారు.అలాంటి శ్రీరాముని ఆలయ నిర్మాణం మధ్యలోనే ఆగితే అరిష్టంగా భావిస్తారు గ్రామ ప్రజలు.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ పరిధి 20వ వార్డులో శ్రీరాముని ఆలయ పునర్నిర్మాణం గత రెండు సంవత్సరాల నుంచి ఎటువంటి కదలిక లేదు.గత మూడు సంవత్సరాల క్రితం ఆలయ నిర్మాణం చేపట్టిన స్థానిక ప్రజాప్రతినిధులు ఆలయాన్ని అసంపూర్తిగా నిర్మించి మధ్యలోనే వదిలేశారు.లక్షల రూపాయలతో ఆలయ నిర్మాణం చేపట్టి మధ్యలో వదిలేయడంపై స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా అటు గ్రామానికి,కాలనీకి కూడా అరిష్టంగా భావిస్తున్నారు. గతంలో ఉన్న ఆలయ కమిటీ సభ్యులు,ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఆలయ పునర్నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు కాలనీ ప్రజలు.ఆలయా నిర్మాణానికి కావాల్సిన నిధిని చందారూపంగా దాతల సహకారం తీసుకొని శ్రీరామ కాలనీకి,రామ మందిరం నిర్మించాలని కోరుతున్నారు స్థానికులు.

# వికారాబాద్‌లో అనుమతులకు మించి నిర్మాణాలు

- వికారాబాద్‌లో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు
- అనుమతులు ఒకలా.. నిర్మాణాలు మరోలా..
- చిన్నచిన్న ప్లాట్లలోనూ నాలుగైదు అంతస్తుల నిర్మాణాలు
- మరో వైపు ప్రభుత్వ స్థలాలు కబ్జా..! • చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 03): వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాల జాతర కొనసాగుతున్నది. అనుమతులు గోరంతా.. నిర్మాణాలు కొండంత అన్న చందంగా ఇక్కడ వ్యవహారం సాగుతుంది. చిన్న చిన్న ప్లాట్లల్లో కూడా నాలుగైదు అంతస్తులు నిర్మాణాలు చేపట్టి మున్సిపల్ చట్టాన్ని తుంగలోతొక్కుతున్నారు. ఇలా నిబంధనలు పాటించకకుండా యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపట్టడం ఆశ్చర్యా నికి గురిచేస్తుంది. వికారాబాద్ మున్సిపల్ పరిధిలో చేపట్టే నిర్మాణాలను ఎప్పటికప్పుడు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఇక్కడ జరిగే అక్రమ నిర్మాణాల వెనుక రాజకీయ నాయకుల హస్తం మెండుగా ఉంటుందని విమర్శలు మెండుగా వినిపిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో ప్రభుత్వ స్థలాలను,మున్సిపల్ స్థలాలను కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలుస్తుంది.

**అనుమతులకు మించి నిర్మాణాలు..**

వికారాబదలో కొందరు జీ ప్లస్ టు అనుమతి తీసుకొని నాలుగైందు అంతస్తులు నిర్మాణాలు సాగిస్తున్నారు. నిబంధనల ప్రకారం భవన నిర్మాణాల చుట్టూ ఖాళీ స్థలం వదిలేయాల్సి ఉన్నా ఎక్కడ ఈ నిబంధన పాటిస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. 75 గజాల లోపు ఉన్న ఇంటి నిర్మాణానికి ఎలాంటి సెట్ బ్యాక్ వదలాల్సి ఉండదు. కాని 75 గజాలు కంటే ఎక్కువ ఇంటి నిర్మాణాలు, కాంప్లెక్స్‌లు, అపార్ట్‌మెంట్‌లు, నాన్ రెసిడెన్షియల్ బిల్డింగ్‌లు నిర్మాణం చేపడితే ఖచ్చితంగా సెట్ బ్యాక్‌తో పాటు ఫైర్ సేఫ్ట్ వంటి నిబంధనాలు పాటించి నిర్మాణాలు చేపట్టవలసి ఉంటుంది. కాని వికారాబాద్‌లో మాత్రం ఇవేవి పట్టనట్లుగా అడ్డగోలిగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఇంత జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం మొద్దు నిద్రలో ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా టౌన్ ప్లానింగ్ విభాగంగా కొందరు అధికారులు మామూళ్లకు అలవాటు పడడంతో ఇదే అదునుగా భావించే అక్రమార్కులు వారికి చేతులు తడిపి వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఎక్కడికక్కడ అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా టౌన్ ప్లానింగ్ భాగం నిర్లక్ష్యపు నిద్ర మత్తును వీడడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అక్రమార్కులకు అండగా టౌన్ ప్లానింగ్ అధికారులు..?**

వికారాబాద్ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు వందలాదిగా వెలుస్తున్నప్పటికి మున్సిపల్ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడంతో వారిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులకు చేతులు తడపడంతోనే అక్రమ నిర్మాణాలపై మౌనంగా ఉంటున్నారని వారిపై అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై ఎవరైనా స్థానికులు ఫిర్యాదు చేస్తే టౌన్ ప్లానింగ్ అధికారులు నామమాత్రంగా నోటీసులు జారీ చేసి చేతులు దులిపేసుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా ఓ అక్రమ నిర్మాణంవెలుగులోకి రావడంతో మున్సిపల్ అధికారులు తూతూ మంత్రంగా నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారు. కాగా నోటీసులు ఇచ్చినప్పటికి అక్రమ నిర్మాణంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం. ఇలా వికారాబాద్‌లో వందలాదిగా అక్రమాలు కొనసాగుతున్నాయి. అంతేకాకుండా పట్టణంలోని కొన్ని వెంచర్లకు కూడా సరైన అనుమతులు లేవని విశ్వసనీయ సమాచారం. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమనిర్మాణాల విషయంలో ఏమాత్రం వీక్షించకుండా తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# రాముణ్ణి మొక్కుదాం... బీజెపీని తొక్కుదాం...

**మొదటిపేజీ తరువాయి...** బిఆర్‌ఎస్ పార్టీలో పదవులను అనుభవించి మాజీ మంత్రి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి లు బిఆర్‌ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. యాక్టింగ్ లో ఆ ఇద్దరికీ ఆస్కార్ అవార్డు ఇచ్చిన కూడా తక్కువనే అన్నారు. వారు తిరిగి పార్టీలకు వస్తే ఎట్టి పరిస్థితిలో చేర్చుకోమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మహిళకు ప్రతినెల 2500 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.... కెసిఆర్ అందించిన సంక్షేమ పథకాలను స్వర్ణయుగంతో పోల్చవచ్చన్నారు. వికారాబాద్ జిల్లా పై కెసిఆర్ కు పూర్తి అవగాహన ఉందని, ప్రతి సమావేశంలో కేసీఆర్ వికారాబాద్ గురించి అడిగి తెలుసుకునే వారన్నారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ..... ఈనెల 13వ తేదీన చేవెళ్లలో జరిగే బహిరంగ సభకు మాజీ సీఎం కేసీఆర్ పాల్గొంటున్నారని, ఈ సమావేశం అత్యధికంగా ప్రజలు తరలి రావాలని కోరారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ వాణి దేవి, చేవెళ్ల పార్లమెంట్ బిఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రాజు గౌడ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ విజయకుమార్, నాయకులు కార్తీక్ రెడ్డి నాగేందర్ గౌడ్, కమల్ రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు,కార్యకర్తలు.

# రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి ధాన్యం సేకరించాలి

- వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్03):రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి ధాన్యం సేకరించాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో 2023-24 రబి (యాసంగి) వరి ధాన్యం కొనుగోలుపై పౌరసరఫరాల సంస్థ, శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ.. 2023-24 యాసంగి సీజన్ లో ధాన్యం కొనుగోలుకు అన్ని విధాల సిద్ధంగా ఉండాలన్నారు. ఇప్పటికే 8 మండలాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, రెండు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో కేంద్రాలను ప్రారంభించి వరి ధాన్యం సేకరణకు సంసిద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎవరైనా పొరపాటు చేసినట్లు మా దృష్టికి వస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. జిల్లాలో ఐకెపి, పిఏసియస్, డీసీఎంఎస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 122 కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యాన్ని సేకరించనున్నట్లు ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో కావలసిన సౌకర్యాలు తూకం మిషన్లు, టార్పాలిన్స్ , గన్ని బ్యాగులు, తేమ మీటర్స్, ప్యాడి క్లీనర్స్, లైటింగ్ తదితర మౌలిక వసతులు అన్ని అందుబాటులో ఉంచాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ఈ సంవత్సరం యాసంగిలో వ్యవసాయ శాఖ అంచనా మేరకు లక్ష 93 వేలకు పైగా మెట్రిక్ టన్నుల దాన్యం రావచ్చునని ఆయన అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను లోతట్టు ప్రాంతాలలో కాకుండా, ఎత్తయిన ప్రదేశాలలో వర్షపు నీరు నిలవకుండా, రవాణాకు సౌకర్యవంతంగా ఉండే స్థలాలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు.వేసవిని దృష్టిలో పెట్టుకొని రైతుల సౌకర్యార్థం టెంట్లు, మంచి నీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. వరి పంటకు కనీస మద్దతు ధర క్వింటాలు కు గ్రేడ్-ఏ రకానికి 2203 రూపాయలు, సాధారణ రకానికి 2183 రూపాయలు చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుగుణ భాయి, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, డిఆర్డిఓ శ్రీనివాస్, డి సి ఓ ఈశ్వరయ్య, డి ఎం సి ఎస్ మేనేజర్ శ్యాంసుందర్ రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ డీటీలు, ట్రాన్స్ పోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు.

# వికారాబాద్‌లో ఈవీఎం స్ట్రాంగ్ రూంను పరిశీలించిన కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



వికారాబాద్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఈవీఎం స్ట్రాంగ్ రూంను పరిశీలిస్తున్నకలెక్టర్ సి.నారాయణ రెడ్డి.

వికారాబాద్,మేజర్‌న్యూస్(ఏఫ్రిల్03):ప్రతి నెల ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఇ వి ఎం స్ట్రాంగ్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పరిశీలించారు.బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న ఇవి ఏం స్ట్రాంగ్ రూమ్ దగ్గర పూర్తి బద్రత, పోలీస్ బందోబస్తు వీటన్నింటిని ఆయన పరిశీలించారు. చుట్టూ పరిసరాలను పరిశీలించి అక్కడున్న సిబ్బంది కి తగు సూచనలు చేశారు.త్రాగు నీరు మౌళిక వసతులు ఏర్పాటు చేయాలనీ సిబ్బందికి ఆదేశించారు.రిజిస్ట్రర్‌లను తనిఖీ చేసి రిజిస్టర్‌లో సంతకాలు చేశారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ తహసిల్దారు లక్ష్మి నారాయణ , ఎన్నికల విభాగం అధికారి శ్రీనివాస్. నర్సింహా రెడ్డి ఉన్నారు.

# సుదర్శన్ చావుకు కారణమైన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- సిపిఐఎం నాయకులు డిమాండ్



ఆర్. మహిపాల్

వికారాబాద్,మేజర్ న్యూస్ (ఎప్రిల్ 03): అవమానము భరించలేక దళితుడు సుదర్శన్ (50) చావుకు కారణమైన రాజేందర్ రెడ్డి, హర్ష వర్ధన్ రెడ్డి, గ్రామ సెక్రటరీ, ఎంపీడీవో, ఎంపిఓ తదితరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని హరిదాస్ పల్లి గ్రామానికి చెందిన సుదర్శన్ (50) మంగళ వారం చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తన సొంత గ్రామంలో ఇల్లు నిర్మిస్తున్నందుకు అధికారులు దానిని కూల్చి వేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు శ్రీను, అనిల్ కుమార్, వెంకట్, డీఎస్పీ నాయకులు వెంకట్, శ్రీను, శేఖర్, రాజు, మల్లేష్ కుటుంబ సభ్యులు ఉన్నారు.

# చెట్టుకు ఉరివేసుకుని వ్యక్తి మృతి



ధారూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03): మండల పరిధిలోని హరిదాస్ పల్లి గ్రామానికి చెందిన సుదర్శన్ (50) మంగళవారం చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.తన సొంత గ్రామంలో ఇల్లు నిర్మిస్తున్నందుకు అధికారులు దానిని కూల్చి వేశారు. దీంతో మనాస్థాపం చెంది చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య అమృతమ్మ పిర్యాదు మేరకు చేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలు మధ్యాహ్నం బయటకు రావోద్దు

**మొదటిపేజీ తరువాయి...**

ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు మరింత జాగ్రత్తగా ఉండాలని, ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా అధికారులు తగు సూచనలు చేయాల్సిందిగా తెలిపారు. ఎండల్లో పనిచేయడం, ఆటలాడటం చెప్పులు లేకుండా బయట తిరగడం వంటివి చేయవద్దని తెలిపారు. పార్క్ చేసిన వాహనాల్లోకి పిల్లలు, పెంపుడు జంతువులు వెళ్లకుండా చూడాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యలో వంటగదికి దూరంగా ఉండటం మంచిదని తెలిపారు. మద్యం, చాయ్, కాఫీ, స్వీట్స్, కూల్‌డ్రింక్స్‌కు దూరంగా ఉండడం శ్రేయస్కారమన్నారు. శరీర ఉష్ణోగ్రతలు 40.5 సెంటిగ్రేడ్ కంటే ఎక్కువగా నమోదవడం, విపరీతమైన చెమట, దాహం వేయడం, మగత, బలహీనత, తలతిప్పడం, కండరాలు పట్టేయడం వంటి లక్షణాలు కనిఫిస్తే అప్రమత్తంగా ఉంటూ వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు.

# ప్రజాగర్జనను విజయవంతం చేద్దాం : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03): ఈ నెల 6న తుక్కుగూడలో నిర్వహించతలపెట్టిన ప్రజాగర్జనను విజయవంతం చేద్దామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. షాద్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని మాట్లాడారు. తుక్కుగూడ ప్రజాగర్జనకు కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ హాజరవుతున్నారన్నారు. 10లక్షల మందితో నిర్వహిస్తున్న బహిరంగసభకు షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి 15వేలకు తగ్గకుండా తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో బాబర్‌ఖాన్, చెంది తిరుపతిరెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, చెన్నయ్య, సుదర్శన్‌గౌడ్, జంగ నర్సింహులుయాదవ్, వీరేశం, అగ్గనూరు బస్వం, కొమ్ము కృష్ణ, ఎలికట్ట శ్రీశైలం, మురళీమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ శంకుస్థాపనకు ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి ఆహ్వానం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 03): కందుకూరు మండలం పరిధిలోని అగర్‌మియాగూడ గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయ, భ్రమరాంబ సహిత శ్రీమల్లికార్జున స్వామీ వార్ల దేవాలయ శంకుస్థాపనకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఆహ్వానం పత్రిక అందించారు. బుధవారం గ్రామస్తులు వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి, ఈర్లపల్లి భూపాల్‌రెడ్డి, లిక్కి జంగారెడ్డి, ఎన్.గణేష్, వి.సంతోష్ రెడ్డిలు ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అంద జేస్తూ...గ్రామంలో శుక్రవారం ఉదయం 7:43 గంటలకు ప్రసన్నాంజనేయ స్వామీ, భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామీ వార్ల దేవాలయ శంకుస్థాపనలో పాల్గొన వల్సిందిగా ఎమ్మెల్యే సబితారెడ్డికి ఆహ్వానం అందించి కోరినట్లు వారు తెలిపారు.

# అగ్ని ప్రమాదంలో తగలబడిన ఇళ్ళను పరిశీలించిన... నాయకులు

### - 25 నుండి 30 ఇళ్లలో అగ్ని ప్రమాదం - బడంగ్పేట్ మేయర్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 03): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ సాయి కృపా నగర్ లో మంగళవారం రాత్రి షార్ట్ సర్క్యూట్ జరిగి 25 నుండి 30 ఇళ్లలో అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలుసుకుని బుధవారం ఉదయం బడంగ్పేట్ మేయర్ తో పాటు మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి ప్రమాదం జరిగిన స్థలాన్ని సందర్శించారు. తీగల కృష్ణారెడ్డి కాలనీ వారినీ అడిగి తెలుసుకున్నారు. ఎయిర్టెల్ సంబంధించిన కంపెనీ వారు కేబుల్ లైన్ మారుతున్నప్పుడు దానికి హెచ్డి లైన్ కలిసి ఈ ప్రమాదం సంభవించిందని పలువురు పేర్కొన్నారు. ఈ ప్రమాదంపై మీర్పేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కూడా ఇవ్వడం జరిగిందని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ... సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా పోలీస్ శాఖను ఆదేశించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి మీర్పేట్ కార్పొరేటర్లు భాస్కర్ రెడ్డి, రామచందర్, కాలనీ ప్రెసిడెంట్ బల్వంత్ రెడ్డి, మిర్పేట్ మాజీ సర్పంచ్ మల్లె పాండు గౌడ్, సిద్దాల బాలప్ప, మనోహర్ రెడ్డి, మైపాల్ రెడ్డి, భాస్కర్, సురేందర్, నరసింహ, కాలనీ



వాసులు, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రమ శిక్షణతో విద్యను అభ్యసించాలి

### పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నవీన్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 03 ) : విద్యార్థులు క్రమశిక్షణతో విద్య అభ్యసించాలని పాఠశాల ప్రదానోపాధ్యాయులు నవీన్ కుమార్ అన్నారు. బుదవారం కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్‌డే జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు శ్రద్ధగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు క్రమ శిక్షణతో మెలగి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకరావాలని పేర్కోన్నారు. బాలబాలికలకు ఆట పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్విహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లును ప్రదానోపాధ్యాయుల చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గోన్నారు.

# ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేయడానికి 5కె రన్ - ఆర్డీవో సూరజ్ కుమార్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 3): ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వీలుగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా తుక్కుగూడ మున్సిపల్ కేంద్రంలో అయ్యప్ప గుడి నుండి ఇమాం గుడా వరకు బుధవారం ఉదయం ఐ ఓట్ ఫర్ షూర్ అనే నినాదంతో నిర్వహించిన 5కె రన్ ఉత్సంహగా సాగింది. వివిధ వర్గాల వారు స్వచ్ఛంధంగా 5కె రన్‌లో పాల్గొని ప్రజాస్వామ్య పరిణతి చాటారు.వివిధ శాఖల అధికారులతో పాటు యువజన సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంత చేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో సూరజ్ కుమార్ మాట్లాడుతూ..18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం ఆన్‌లైన్లులో దరఖాస్తు చేసుకోవాలన్నారు.దరఖాస్తు చేసుకొవాడానికి ఏప్రిల్ 14 చివరి తేదిఅని, నమోదయి ఉంటే ఓటు హక్కు తప్పని సరిగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి మే 13న తేదిన ఉపయోగించుకోవాలని అన్నారు.ప్రతి ఒక్కరూ ఎటువంటి భయాందోళనకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ★కమీషనర్ వెంకట్‌రాం మాట్లాడుతూ... ఓటరు హెల్ప్ లైన్ యాప్ ద్వారా వారి ఓటు హక్కు ఎక్కడ ఉందో తెలుసుకోవచ్చని ,సి విజిల్ యాప్ ద్వారా అవినీతి అక్రమాలను ఆరికట్టవచ్చని అన్నారు.అనంతరం ఫ్యాబ్‌సీటి రోడ్డు వద్ద ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ , మీర్‌పేట్ జల్‌పల్లి కమీషనర్లు చంద్ర శేఖర్, రఘు, వాణీ, తహాశీల్దార్లు విజయలక్ష్మి, గోపాల్ మున్సిపాలీటీ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 03) మండలంలోని కటికపల్లి గ్రామ పంచాయతీలో బుధవారం ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సంఘం కార్యదర్శి సంపూర్ణ, సీసీ రాజబాబు, వీఏవో మంజుల, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోలింగ్ యంత్రాల మొదటి దశ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా నిర్వహించామన్న కలెక్టర్ గౌతం పోట్రూ
- పాల్గొన్న కాంగ్రెస్, బిజెపి, బి.ఎస్.పిల ప్రతినిధులు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03): జిల్లాలో మొదటి దశ ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి.ప్యాట్ యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా నిర్వహించామని మేడ్చల్ – మల్కాజ్ గిరి పార్లమెంటరీ నియోజక వర్గ ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీసీ హాలులో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలసి కలెక్టర్ గౌతం ఈవీఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ ను నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టామన్నారు. జిల్లాలోని మేడ్చల్, మల్కాజ్గిరి, కుకుట్ పల్లి, క్కుత్బుల్లాపూర్, ఉప్పల్ ఐదు నియోజకవర్గాలలో గల 2,425 పోలింగ్ కేంద్రాలకు ఆన్ లైన్ ద్వారా ఈవీఎం యంత్రాలను కేటాయించామన్నారు. జిల్లాలోని మేడ్చల్ నియోజకవర్గం పరిధిలో 591 పోలింగ్ కేంద్రాలకు – 738 కంట్రోల్ యూనిట్లు, 738 బ్యాలెట్ యూనిట్లు, 827 వివి ప్యాట్ లు కేటాయించగా, మల్కాజిగిరి నియోజకవర్గానికి 418 పోలింగ్ కేంద్రాలకు – 522 కంట్రోల్ యూనిట్ లు, 522బ్యాలెట్ యూనిట్లు, 585 వివి ప్యాట్ లను, కుకుట్ పల్లి నియోజకవర్గం పరిధిలో 417 పోలింగ్ కేంద్రాలకు – 521 కంట్రోల్ యూనిట్లు, 521 బ్యాలెట్ యూనిట్లు, 583 వివి ప్యాట్ లు, క్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో 592 పోలింగ్ కేంద్రాలకు – 740 కంట్రోల్ యూనిట్లు, 740 బ్యాలెట్ యూనిట్లు, 828 వివి ప్యాట్ లు, ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో 407 పోలింగ్ కేంద్రాలకు – 508కంట్రోల్ యూనిట్లు, 508 బ్యాలెట్ యూనిట్లు, 569 వివి ప్యాట్ లు, మొత్తం 3,029 సియు లు, 3,029 బియు లు, 3,393 వివి ప్యాట్ లు కేటాయించడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ఈ ర్యాండంబజేషన్ ప్రక్రియను నిర్వహించి కేటాయించామన్నారు. మొదటి ర్యాండమైజేషన్ కు సంబంధించిన హార్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందిజేశామని కూడా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఈవిఎం యంత్రాల మొదటి దశ

# ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(ఏఫ్రిల్03):రానున్న లోక్సభ ఎన్నికలకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు.బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్సు హాలు నందు ఆయన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో ఎన్నికలకు సంబంధించి జిల్లాలో కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు, వివి ప్యాట్ల మొదటి దశ రాండమైజేషన్ నిర్వహించారు. ప్రక్రియ పూర్తి చేసి కంప్యూటర్ స్క్రీన్ ద్వారా చూపించారు. జిల్లాలో మొత్తం 1133 పోలింగ్ స్టేషన్లు ఉన్నవని, అదనంగా 15 పోలింగ్ స్టేషన్లు అదనంగా కలుపుకొని మొత్తం 1148 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, బ్యాలట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, 25% శాతం తో, వివి ప్యాట్లు 40%శాతంతో కలిపి అలాట్ చేయడము జరిగిందని తెలిపారు.మూడు రౌండ్లు పూర్తి అయి న తర్వాత ఫైనల్ చేస్తామన్నారు. జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు వికారాబాద్, తాండూర్, పరిగి, కోడంగల్ నియోజ కవర్గాలకు అలాట్ చేస్తామన్నారు. మొదటి రాండమైజేషన్ పూర్తి అయిన బ్యాలెట్ యూనిట్ లు 2210, కంట్రోల్ యూనిట్ లు 1637 ,వివి ప్యాట్ లు 1734లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండంమైజేషన్ నిర్వహించి కేటాయించడం జరిగిందన్నారు. అట్టి జాబితా ను వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీ ప్రతినిధులు కృషి చేయాలని ఆయన తెలిపారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ ,లింగ్యా నాయక్, ఆర్ డి ఓలు వాసుచంద్ర, శ్రీనివాస రావు, సెక్షన్ సుఫరిండెంట్ శ్రీనివాస్ , నర్శింహా రెడ్డి ,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### అధికార యంత్రాంగం పారదర్శకతతో

# పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించాలి

- ఎన్నికల శిక్షణ ప్రోగ్రామ్ ను సద్వినియోగం చేసుకోవాలి
- సహాయ రిటర్నింగ్ అధికారి ఎం. శ్రీనివాస్ రావు వెల్లడి



ఎన్నికల శిక్షణ ప్రోగ్రామ్ లో పాల్గొన్నా ఆర్డీవో శ్రీనివాస్ రావు

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03): అధికార యంత్రాంగం పార్లమెంట్ ఎన్నికల ను పా రదర్శ క త తొ నిర్వహించి విజయ వంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి ఎం. శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎవరు అశ్రద్ధ చేసిన చర్యలు తప్పావు అని ఆయన అన్నారు. తాండూరు పట్టణంలోనీ సాయి పూర్ లో గల నెంబర్ వన్ పాటశాలలో బుదవారం ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ ప్రోగ్రామ్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

పార్లమెంట్ ఎన్నికల ల్లో ప్రిసైడింగ్ అదికారులు, సహాయ ప్రిసైడింగ్ అదికారులు సమన్వయంతో ఉంటూ పనిచేయాలని ఆయన అన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే ట్రైనర్ల వద్ద నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఇక్కడ మూడు వందల పోలింగ్ సిబ్బంది కి గాను 257 మంది మాత్రమే నేడు జరిగిన శిక్షణ ప్రోగ్రామ్లో పాల్గొన్నారని అన్నారు. గైరజర్ ఇన వారు నేడు జరిగే శిక్షణ ప్రోగ్రామ్ లో పాల్గొనక పోతే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు నివేదిక అందజేస్తాని ఆయన చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికే అన్నీ ఏర్పాట్లు సాగుతున్నాయి అని అన్నారు. ఎవరు కుడా ఎలాంటి నిర్ల క్ష్యం .. అశ్రద్ధ వహిస్తే చర్యలూ ఉంటాయి అని అన్నారు. ఇప్పటికే సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగింది అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల చెందిన తహాశీల్దార్లు తరసింగ్, కిషన్, వెంకటేష్, మునిరొద్దిన్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఉష్ణోగ్రతల పట్ల అప్రమత్తంగా ఉండాలి!

- మండల వైద్య అధికారులు వాజుద్దీన్, మాధురి, చంద్ర ప్రకాష్



అవగాహన కల్పిస్తున్న వైద్యులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03):
రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మండల వైద్యాధికారులు వాజుద్దీన్, మాధురి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు అవుతుండ డంతో అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎండలో పనిచేసేవారు వడదెబ్బ బారిన పడే అవకాశా లు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి నీళ్ళు పల్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలని, ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు ఆశ కార్యకర్తలు ఓఆర్ఎస్ పాకెట్స్ పంపిణీ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రశాంతి, మనీష్ కుమార్, సూపర్వైజర్, సిబ్బంది స్వరూపరాణి, యాదమ్మ విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్స్ వెంకటయ్య, అంజు, వెంకటమ్మ, రత్నమ్మ, సుజాత, జంగమ్మ, జ్యోతి, గౌరీ, భారతమ్మ, సుజాత, మంగమ్మ,40 మంది ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

### పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో

# పీవో, ఏపీవోలకు శిక్షణ



పీవో, ఏపీవోల శిక్షణలో మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 3): రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పీవో, ఏపీవోలకు శిక్షణ నిర్వహించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన శిక్షణను వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ పరిశీలించి మాట్లాడారు. ఎన్నికల నిర్వాహణలో ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ల పాత్ర కీలకం అన్నారు. రాజకీయ పార్టీలకతీతంగా ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్కుమార్, నియోజకవర్గంలోని వివిధ మండలాల తహసీల్దార్లు, డిప్యూటి తహసీల్దార్లు పాల్గొన్నారు.

### నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న

## జెడ్పీటీసీ నాగిరెడ్డి, దోమ మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి



గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

దోమ,మేజర్న్యూస్ (ఎప్రిల్ 03): దోమ మండల పరిధిలోని బొంపల్లితాండలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాంజ్య నాయక్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో జెడ్పీటీసీ నాగిరెడ్డి,దోమ మాజీ సర్పంచ్ కె రాజిరెడ్డి,బోంపల్లి ఎంపిటిసి రాములు పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాన్య నాయక్, హరిచందర్ తదితరులు పాల్గొన్నారు.

# చింతచెట్టుపై నుండి పడి వ్యక్తిమృతి

మర్పల్లి మేజర్న్యూస్ (ఏప్రిల్03)ప్రమాదవశాత్తు చింత చెట్టుపై నుండి పడి ఓ వ్యక్తిమృతి చెందిన సంఘటన మర్పల్లి పోలీస్స్టేషన్పరిధిలోని పట్లూర్ గ్రామంలో సోమవారం జరిగింది.మృతుని. మృతుని తండ్రి డప్పు అంతయ్య వివరాలప్రకారం మర్పల్లి మండలంలోని పట్లూర్ గ్రామానికి చెందిన డప్పురాజు(35) అనే వ్యక్తి మంగళవారం తుమ్మలపల్లి గ్రామాశివారులో గల మల్లన్న పటేల్ పొలంలో గల చింత చింత చెట్టుకు చింతపండు తంపుకురావడానికి వెళ్ళి ప్రమాద వశాత్తు చింత చెట్టుపైనుండి పడి మృతి చెందాడనీ ఈమెరకుమర్పల్లి పోలీసులకు ఫిర్యా చెయ్యగా యస్.ఐ కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చెస్తున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం సాధ్యం





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03) ప్రజల ప్రయోజనాలకు అనుకూలంగా పనిచేస్తూ జవాబుదారి పాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో పట్టం కట్టాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపీ మల్లు రవి కోరారు. బుధవారం ఆయన ఆమనగల్లు పట్టణం లో వినూత్నంగాఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి హోటల్లు టీ స్టాల్ లో టిఫిన్ చేస్తున్న ప్రజలను కలుసుకొని కాంగ్రెస్కు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం హోటలలో ఆయన తినుబండారాలను తయారు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల అభివృాఎద్ధి సంక్షేమం సాధ్యం.దేశంలో ప్రజలకు భరోసా కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని అందులో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీ లైన మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం .200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే సబ్సిడీపై సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు .రాజీవ్ఆరోగ్య .శ్రీ రైతు భరోసా. యువ వికాసం . లాంటి పథకాలను రాష్ట్రంలో అమలు చేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పేదలు, అన్ని వర్గాల ప్రజల అభివృాఎద్ధిని కాంక్షించే కాంగ్రెస్ పార్టీని గెలిపించి ఆశించిన పాలన అందుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్ఫుల జంగయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జగన్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కృాఎష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ సంక్షేమ పథకాలే భారీ మెజారిటీతో గెలిపిస్తాయి - బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03): మోడీ సంక్షేమ పథకాలే భారీ మెజారిటీతో గెలిపిస్తాయని పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గడపగడపకు మోడీ అనే నినాదం సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో పలు కాలనీలో పర్యటించి ప్రచారం ముమ్మరం చేశారు. అనంతరం బిజెపి అభ్యర్థి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం చేసిన అభివృాఎద్దే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలుపు ఖాయం అన్నారు. భువనగిరి నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగిరితే ప్రజల మౌలిక సమస్యలు పెండింగ్ లో ఉన్న పలు అభివృాఎద్ధి కార్యక్రమాలు, అదనపు నిధులు తీసుకొచ్చి పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. భువనగిరి పార్లమెంటుపై బిజెపికి మరోసారి అవకాశం ఇయ్యాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ప్రజల సమస్యలే మొదటి ఎజెండా : కమిషనర్ బి. సత్యనారాయణ రెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మార్చి 4): తుర్కయంజాలు మున్సిపాలిటీ పరిధిలోని అన్నీ వార్డులలో ప్రజల సమస్యలే మొదటి ఏజెండగా పని చేస్తున్నామని మున్సిపల్ కమీషనర్ బి. సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ వార్డు కార్యాలయంలో చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి ఆదేశాల మేరకు కార్యాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా కమీషనర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలో గల అన్ని వార్డులో ప్రతి సమస్యను పరిష్కరించుటకు తమ వంతుగా కృాఎషి చేస్తున్నామన్నారు. ప్రజలకు మౌళిక వసతులు కల్పించుటకు కార్యాలయంలో అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు.అన్ని వార్డులలో ఆస్తి పన్ను, వ్యాపార లైసెన్స్ లు వంద శాతం వసూలుతోనే మున్సిపాలిటీ అభివృాఎద్ధి జరగుతుందన్నారు. వేసవి కాలంలో త్రాగు నీరు సమస్య రాకుండా హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్ అధికారులతో 24 గంటలు సమన్వయం చేసుకోవాలన్నారు. చిన్న చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని, ప్రజలను కార్యాలయం చుట్టూ పదే, పదే తిప్పొద్దని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని ఆన్లైన్ సేవలను వినియోగించుకుంటే, సమస్యల పరిష్కారం సులభమవుతుందని అన్నారు. ప్రభుత్వ స్థలాల రక్షణ, పార్కు స్థలాల రక్షణ, హరితహారం కార్యక్రమంలో వంద శాతం చెట్ల రక్షణ అందరి భాద్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ మల్లిఖార్జున్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,ఇ.ఇ హరీష్ పాల్గొన్నారు.

## మన్నెగూడలో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (మార్చి 3): దొడ్డి కొమురయ్య 97వ జయంతిని పురస్కరించుకొని బుధవారం నీలం సంజీవరెడ్డి నగర్ కాలనీ కురుమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్నం రమేష్ అధ్యక్షతన మన్నేగూడ చౌరస్తా లో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు ఎంతో అభినందనీయం



మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03)ః చలివేంద్రం ఏర్పాటు ఎంతో అభినందనీయం అని గురువరాజు అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని పుప్పాలగూడలో స్కైలా గెట్ ముందు స్కైలా గేటేడ్ కమ్యూనిటి సినియర్ సిటిజన్స్ ఆద్వర్యంలో చలివేంద్రం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా గురువరాజు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలు ఎండ తీవ్రతకు ఇబ్బందిని గమనించి చలివేంద్రం ఏర్పాటు చేసి వాటి ద్వారా మంచినీరు, మజ్జిగ పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

## బాల్యా వివాహాలపై అవగాహన సదస్సు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 03): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జనప్రియ మహానగర్ లో అంగన్వాడీ సెంటర్లో బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాత బాలికలకు వివాహం చేయాలని చదువు ముద్దు పెళ్లి వద్దు అనే నినాదంతో ర్యాలీ తీయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో జనప్రియ కాలనీవాసులతో పాటు సూపర్వైజర్ జ్ఞాన కుమారి, బాల్య వివాహాలపై చక్కని అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ వినీతా దేవి, సూపర్వైజర్ జ్ఞాన కుమారి, ఆరోగ్య శాఖ నుండి ఏఎన్ఎం మంజుల, అంగన్వాడీ టీచర్లు రాజేశ్వరి, ఏ. సంగీత, సుకన్యాకుమారి, సరోజ, లలిత, సంధ్య, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 3 )సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైంది.. అధ్యక్షుడిగా గుండ్రాతి నరేష్ గౌడ్, గౌరవ అధ్యక్షుడిగా గుండ్రాతి కుమార్ గౌడ్, జనరల్ సెక్రెటరీ గజ్జే రాఘవేందర్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌడ సంఘం అధ్యక్షుడు అల్లాజీ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యువజన సంఘం కార్యవర్గ సభ్యులు గౌడ సంఘం అధ్యక్షులు అల్లాజిగౌడ్, ఉపాధ్యక్షులు గంగా రవి, చుక్క నిరంజన్ లకు ప్రత్యేక అభినందనలు తెలిపి. సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన యువజన సంఘం అధ్యక్షుడు నరేష్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం సమస్యలపై ఎల్లప్పుడూ పోరాటం చేస్తామని గౌడ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తమని ఆయన తెలిపారు.

## కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాన్ని కాపాడిన గండిపేట్ తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 03) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హిమాయత్‌సాగర్ ప్రధాన రోడ్డు మార్గంలో సర్వే నెంబర్ 37 ప్రభుత్వ స్థలాన్ని కొంత మంది రేకుల షెడ్డులు వేసి కబ్జా చే యడానికి యత్నించారు. ఈ విషయం తహశీల్దార్ దృష్టికి రాగా ఆయన ప్రభుత్వ స్థలంలో ఉన్న రేకుల షెడ్లు తొలగించాలని ఆర్ఐ విక్రంరెడ్డి సురేష్‌లకు ఆదేశాలు జారీ చేయగా బుధవారం సాయంత్రం జేసీబీలతో రేకుల షెడ్లను తొలగించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ

- తెలంగాణ రైతాంగ, సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య
- మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి



కీసర,మేజర్ న్యూస్(ఏప్రిల్,03):తెలంగాణ రైతాంగ, సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డు కొమరయ్య అని నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి వైస్ చైర్మన్ బండారు మల్లేష్ యాదవ్ లు అన్నారు.శ్రీ దొడ్డి కొమురయ్య 97 వ,జయంతి సందర్భంగా..నాగారం మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాటం తొలి అమరుడు దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. రజాకర్లు దేశ్ముఖులు దొరలు జమిందార్ల దుర్మార్గాలు, దురాగతాలను సహించలేక వారిపై వీరోచితంగా పోరాడి అమారుడైన దొడ్డి కొమరయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, వైస్ చైర్మన్ బండారు మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... తెలంగాణ సాయుధ పోరాటంలో ఎందరో బలిదానాలు చేశారని గుర్తుచేశారు. తెలంగాణ రైతాంగ, సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డు కొమరయ్య అన్నారు. రజకర్ల దురాగతాల దుర్మార్గాలపై వీరోచితంగా పోరాడిన మహా ధైర్యశాలి కొమరయ్య అన్నారు. ఆయన తెలంగాణ సాధనకు కృషి చేశారన్నారు. కురుమలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే విద్య తోనే సాధ్యమన్నారు. సమాజంలో గౌరవం దక్కాలన్నా గౌరవప్రదమైన జీవనం గడపాలంటే విద్యతోనే సాధ్యం అన్నారు. కురుమల విద్య, ఆర్థికాభివృద్ధి జరగాలంటే ప్రతి జిల్లాలో కురుమ సాంఘిక సంక్షేమ హాస్టళ్లు ఏర్పాటు చేయాలన్నారు. టెక్నాలజీతో ముందుకు సాగాలన్నారు. బర్లు గొర్లతో భావితరాల విద్య సాకారం కాదన్నారు. ప్రాచీన కళలను కాపాడుతున్న ఒగ్గు కళాకారుల్లో మంచి నైపుణ్యం ఉంటుందన్నారు. వారిని కాపాడుకోవాలసిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. వారి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. బడుగు బలహీనవర్గాలు ఆర్థికంగా విద్యాపరంగా ఎదిగినప్పుడే సామాజిక తెలంగాణ సహకారం అవుతుందన్నారు. దొడ్డి కొమరయ్య ఆశయాలకు చేయూతనివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో.. కౌన్సిలర్లు బిజ్జ శ్రీనివాస్ గౌడ్, కౌకుట్ల అనంత్ రెడ్డి, అన్నం రాజు లావణ్య శ్రీనివాస్,సుమిత్ర సురేష్, మరియు నాగారం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తేళ్ల శ్రీధర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొండా జంగరెడ్డి, బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు, చీర సురేష్ కురుమ, మాజీ వార్డు సభ్యులు చిన్నంరాజు సాయినాథ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మహేందర్ యాదవ్,రాంపల్లి మాజీ సర్పంచ్ అరిగే రాములు కురుమ, ఉమా శంకర్, పెసరు లింగారెడ్డి, రవీంద్ర నగర్ కాలనీ గౌరవ సలహాదారులు కొండేటి శ్రీనివాస్ రెడ్డి, హనుమాన్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్యాంసుందర్రావు, నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి , నాగారం కురుమ సంఘం అధ్యక్షులు జనే యాదగిరి కురుమ, ప్రధాన కార్యదర్శి నోముల నాగరాజు కురుమ, సలహాదారులు గౌర గణేష్ కురుమ, చిన్న%శీ% భాస్కర్ కురుమ, మాయకోటి అంజయ్య కురుమ,ఎమ్మా మహేశ్వర్ కురుమ,చెట్టుకూరి నాగార్జున కురుమ, నంద నరేష్ కురుమ, ఉపాధ్యక్షులు చిన్నం పాండు కురుమ, పోతరాజు రవి కురుమ, కోశాధికారి జోగు రాములు, సహాయ క్యాషియర్ చీర నవీన్ కురుమ, సహాయ కార్యదర్శి కౌడే వీరస్వామి కురుమ జల్లి ఉమేష్ కురుమ, కార్యవర్గ సభ్యులు బుగ్గ నరేష్ కురుమ, మజ్జిగ కృష్ణ కురుమ, కేమిడి సంపత్ కురుమ మరియు కుల బాంధవులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.

# దేశ సమైక్యతను కాపాడేందుకు బీజేపీకి పట్టం కట్టాలి



ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్( ఏప్రిల్ 03): దేశ సమైక్యత, సమగ్రత కొరకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి బీజేపీకి పట్టం కట్టాలని మల్కాజి గిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ కోరారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ లోని బీఆర్ఎస్ కౌన్సిలర్ చింతల రాజశేఖర్ ఇంటికి ఈటెల రాజేందర్ బుధవారం మర్యాద పూర్వకంగా వెళ్లి బీజేపీలో చేరి మద్దతు చేయాలని కోరారు. భారత దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పర్చటంతో పాటు ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిపిన మోదీని మళ్లి ప్రధాన మంత్రిని చేయాలని కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధి కన్న స్వంత ప్రయోజనాలకే ప్రధాన్యతనిస్తారని, నిస్వార్థంగా దేశ సేవ బీజేపీ నాయకుల తోనే సాధ్యమవుతుందన్నారు. మేడ్చల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని కార్పోరేషన్లు, మున్సిపాలిటీలు, పంచాయతీల నుండి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ముందుకు వచ్చి మద్దతు ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడిగే దమ్ము బీజేపీ కే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, నాయకులు అచ్చిని నర్సింహ్మా, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, పోచారం మున్సిపల్ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్, పోచారం మున్సిపల్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ల బాలేష్ కుర్మ, కౌన్సిలర్ గొంగళ్ల మహేష్ మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏయూలో జాతీయస్థాయి అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమం



ఘట్కేసర్ మేజర్ న్యూస్(ఏప్రిల్, 03):అనురాగ్ విశ్వవిద్యాలయం యొక్క ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం జాతీయ స్థాయి ఒకవారం అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించింది. ఈకార్యక్రమానికి ముఖ్య అ తిథిగా హైదరాబాద్ ఐఐఐటి ప్రొఫెసర్ పొన్నూరంగం కుమారగురు, గౌరవ అతిథిగా ప్రొఫెసర్ పినాకి మిత్రా హాజరయ్యారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాలాజీ ఉట్ల మాట్లాడుతూ అనేక అధ్యాపక అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడానికి మరియు కృత్రిమ మేధస్సు మరియు లోతైన అభ్యాసంపై రాబోయే సాంకేతిక పరిజ్ఞానాలపై వారి జ్ఞానాన్ని మెరుగుపరచడా నికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఒక వారం అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమం, సెషన్ స్పీకర్ల వివరాలు, ఐదు రోజుల షెడ్యూల్ వివరాలను హూడ్, ఏఐ ప్రోగ్రామ్ చైర్ డాక్టర్ ఎ. మల్లిఖార్జున రెడ్డి తెలియజేశారు. ఈకార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా మరియు దేశవ్యాప్తంగా వివి ధ సంస్థల నుండి 250కి పైగా రిజిస్ట్రేషన్లతో విజయవంతం అయినట్లు తెలిపారు. ఇథి యోపియా, సింగపూర్, ఒడిశా, త్రిపుర, మధ్యప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, గోవా, కేరళ, పంజాబ్, రాజస్థాన్, మహారాష్ట్రలకు చెందిన వారు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎస్కేఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్ధిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

మర్పల్లి,మేజర్న్యూస్(ఏఫ్రిల్03)ఃమర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ గ్రామానికి చెందిన డప్పు రాజు ప్రమాద వశాత్తు చెట్టు పై నుంచి పడి మృతి చెందాడు. అదే విధంగా వీర్లపల్లి గ్రామంలో నదిమిదోడ్డి దుర్గయ్య అనారోగ్యముతో మంగళవారం సాయంత్రం మృతి చెందాడు.అదే గ్రామానికి చెందిన చాకలి మల్లయ్య రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అట్టి విషయం తెలుసుకుని ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి వారి అంత్యక్రియలకు ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున 15 వేల రూపాయలు పంపగా పట్లూర్ లో ఎంపీటీసీ ఎం.స్వప్న సురేశ్ మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి 5 వేల నగదు అందజేశారు. వీర్లపల్లి లో స్థానిక నాయకులు గ్రామస్తులతో కలిసి మృతుల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ కే ఆర్ పంపిన నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో బాలు, లక్మయ్య, పీటర్, దుబాయ్, దిలీప్, సుధాకర్, అరుణ్, నారాయణరెడ్డి చుక్కారెడ్డి,మధుసూదన్ రెడ్డి,ఈ.వెంకటేట్ ఈ.ప్రవీణ్ పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

- బషీరాబాద్ ఎంపీడీవో జె.రాఘువులు వెల్లడి



బషీరాబాద్,మేజర్న్యూస్(ఏప్రిల్ 03):నేడు ఉదయం 11ః00 గంటలకు బషీరాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని బషీరాబాద్ ఎంపీడీవో రాఘువులు బుధవాకం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కావున కార్యక్రమానికి ఎంపీటీసీలు, వివిధ గ్రామాల కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు హాజరుకావాలని తెలిపారు.

## తెలంగాణ సాయుధ పోరాట
# యోధుడు దొడ్డి కొమురయ్య

ఆర్.నాగప్ప, కురమ సంఘం
వికారాబాద్ జిల్లా కార్యదర్శి



కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 3): తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని కురమ సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఆర్.నాగప్ప అన్నారు. బుధవారం దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం...పోరాడితే పోయేదేమి లేదన్న తెగింపుతో భూమి, భుక్తి, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం అసువులు బాసిన మహానీయుడని కొనియాడారు. ఉక్కు సంకల్పంతో ప్రాణాలను తృణప్రాయంగా భావించి పోరాడిన వీరులు, వీరవనితలు ఎందరో ఆ ఉద్యమంలో నేలకొరిగిన తొలి యోధుడు దొడ్డి కొమురయ్య పోరాట వీరులకు స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు మల్లప్ప, భాస్కర్, దస్తప్ప, రాంచందర్, నర్సప్ప ఉన్నారు.

# గద్వాల్ అసెంబ్లీ కోఆర్డినేటర్గా పట్లోళ్ల రఘువీర్ రెడ్డి



ధారూర్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03)ః గద్వాల్ అసెంబ్లీ కోఆర్డినేటర్ గా టి.పిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డిని నియమిస్తూ టి.పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ బుధవారం ఉత్తర్వులను జారీ చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీరారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సీఎం,పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నమ్మకంతో గద్వాల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియమించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. నాపై నమ్మకంతో పెట్టిన బాధ్యతను నెరవేరుస్తానని అన్నారు. గద్వాల్ నియోజకవర్గం నుండి నాగర్ కర్నూల్ లోక్ సభ అభ్యర్థి అయిన మల్లు రవి గెలుపుకు భారీ మెజార్టీ ఇచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

- డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి



అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందిస్తున్న నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03)ఃనిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని డిసిసి ఉపాధ్యక్షుడు బాలుసాని భీంరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కొమ్ము అనంతమ్మ అనారోగ్యంతో మరణించడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పిస్తూ అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆంజనేయులు, రాములు, దస్తయ్య, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

# వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా

# బోర్‌వేల్స్ అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి

● టెలికాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏఫ్రిల్03): వేసవిలో మంచి నీటి ఎద్దడి తలెత్తకుండా గ్రామాలలో బోర్ వేల్స్ అన్నికూడా అందుబాటులో ఉండేటట్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆయన జిల్లాలో మున్సిపల్, గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు బోరేవెల్స్, చేతిపంపులను మరమ్మతులు చేపట్టే దిశగా మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మంజూరైన పనులన్నింటినీ పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని, బోర్ వెల్స్, చేతి పంపులు పనిచేయనట్లయితే పెండింగ్ ఉన్న వాటికీ మరమ్మత్తుల పనులు పూర్తి చేసి వినియోగంలోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజలకు త్రాగునీరు అందించడంలో అలసత్వం వహించారాదని అన్నారు. ఇప్పటి వరకు ఎన్ని పనులు గ్రౌండ్ అయినవి , ఇంకా చేయాల్సిన వాటిని పూర్తి చేయాలనీ ఆదేశించారు . మిషన్ భగీరథ, పంచాయత్ రాజ్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తూ మంచినీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలు ఉన్న గ్రామాలను గుర్తించి సత్వరమే పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇప్పటికే మంజూరైన పనులన్నింటినీ పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి మండలం వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బాబు శ్రీనివాసు, నాగేశ్వరరావు, మిషన్ భగీరథ ఏఈలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన తిమ్మారెడ్డి పల్లి కాంగ్రెస్ నాయకులు



సీఎం రేవంత్ రెడ్డితో నాయకులు

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఎప్రిల్ 03): దౌల్తాబాద్ మండల్ తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నరసింహ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి, దౌల్తాబాద్ మండలం గురించి పలు అభివృద్ధి పనుల మాట్లాడారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి పల్లి నర్సింహా బాస్కర్,మదరప్ప, ఈశ్వర్,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తమైన మేడ్చల్ జిల్లా... వైద్య ఆరోగ్య శాఖ

● క్లినిక్‌లు, ల్యాబ్‌లపై ఆకస్మిక తనిఖీలు
● ఒకే రోజు రెండు క్లినిక్‌లు, ఒక ల్యాబ్ సీజ్ ● నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు ● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా: రఘునాథ స్వామి హెచ్చరిక




క్లినిక్‌ను సీజ్ చేస్తున్న దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతి నిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 03): మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమైయ్యారు. ఎలాంటి అనుమతులు, అర్హులైన డాక్టర్లు లేకుండా నిర్వహిస్తున్న క్లినిక్ ల పై నిఘా పెట్టి, దాడులు నిర్వహిస్తున్నారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న క్లినిక్ లు, ల్యాబ్ లపై చర్యలు చేపట్టారు. అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న క్లినిక్ లను, ల్యాబ్ లను సీజ్ చేస్తోంది ఆరోగ్య శాఖ.. అందులో భాగంగా, బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి –డాక్టర్: టి. రఘునాథ స్వామి, మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్: ఆనంద్ బృందం తో కలసి అన్హరత డాక్టర్లు, నమోదు కాని పాలీ క్లినిక్‌లు, ఆసుపత్రులను, షాపూర్ నగర్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందులో, ఆర్.ఆర్. శ్రీజన్ క్లినిక్, శ్రీ వీరభద్ర ఫస్ట్ ఎయిడ్ క్లినిక్, పూర్ణ ల్యాబ్ లున్నాయి. ఈ క్లినిక్, ల్యాబ్ ల నుంచి వైద్య పరికరాలు, శస్త్ర చికిత్స కత్తెరలు, ప్రొసీడ్యూరల్ మెటీరియల్స్, ఎపిడ్యూరల్ స్టెరాయిడ్ ఇంజెక్షన్ లు, ఎక్స్పైరీ మందులను స్వాధీనం చేసుకు న్నారు. ఈ క్లినిక్‌ల యాజమాన్యం అర్హత కలిగిన వైద్యులు, సిబ్బంది లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ, ఆసుపత్రిని నడుపుతున్నయని, ఇది ప్రజలకు ముఖ్యంగా అమాయక ప్రజలకు నష్టం కలిగిస్తుందని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పష్టం చేశారు. చట్టవిరుద్ధంగా, అర్హత కలిగిన వైద్యులతో నమోదు లేకుండా,ఈ క్లినిక్ కు చిన్న శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నాయని, అలాగే అనుమతి లేకుండా వైద్య నిపుణులుగా ప్రాక్టీస్ చేసి, ప్రచారం చేసుకుంటున్నారని తేల్చారు. దీంతో, వెంటనే జిల్లా డీ.ఎం.హెచ్.ఓ బృందం, పోలీసు, రెవెన్యూ శాఖ అధికారుల సమక్షంలో ఆ క్లినిక్ లను తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్స్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్ 2010, (కేంద్ర చట్టం నెంబర్: 23 ఆఫ్ 2010) అండ్ రూల్స్ 2022 ప్రకారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా, డి.ఎం.హెచ్.వో డా: రఘు నాథ స్వామి మాట్లాడుతూ, జిల్లాలో నిబంధనలు ఉల్లంఘించిన ఏ ఆసుపత్రి పై నైనా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో షాపూర్ నగర్ యు.పీ.హెచ్.సీ వైద్య శాఖ అధికారి నవనీత, వైద్య ఆరోగ్య శాఖ మాస్ మీడియా అధికారి అంజన్న , పి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.




క్లీనిక్‌ను సీజ్ చేస్తున్న దృశ్యం.

## ఘనంగా దొడ్డి కొమురయ్య 97వ జయంతి ఉత్సవాలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 03): తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం కొమురయ్య 97 జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కందుకూరు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య కురుమ, గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్ కురుమ ఆధ్వర్యంలో కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేపి నివాళ్ళర్పించి జయంతిని జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... నేటి తరం యువత కొమురయ్య స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ఆయన మార్గంలో నడవాలని, వారు చేసిన పోరాటాన్ని వివరించారు, నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా, తెలంగాణలో జరుగుతన్న దోపిడి దౌర్జన్యాలను ఎదిరించిన వీరుడు కొమురయ్య అని కొనియాడారు. కురుమలు విద్యా, సామాజిక, రాజకీయ, ఉద్యోగ రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముచ్చర్ల ఎంపీటీసీ బక్క మల్లేష్ కురుమ, మాజీ వార్డు సభ్యులు ఏకుల మల్లేష్ కురుమ, సిద్దాల శ్రీను,జిల్లా కురుమ యువచైతన్య కార్యదర్శి జగదీష్, అచ్చన పాండు, చిందం అనిల్, శ్రీనివాస్ కురుమ, శివ కురుమ, సాయికిరణ్, శివకుమార్, మహేష్ కురుమ, కుల బాంవధవులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళలు

● లెనిన్ నగర్‌లో కారు దిగి చేయి కలిపిన మహిళలు నాయకులు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 03): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్ నగర్‌లో భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు కళ్లెం పద్మ ఆమె అనుచరులతో కలిసి మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనిత హరినాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి తీగల కృష్ణారెడ్డి తీగల అనిత రెడ్డి కలిసి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. తీగల అనిత రెడ్డి మాట్లాడుతూ... భారత రాష్ట్ర సమితి నాయకురాలు కళ్లెం పద్మ ఆమె అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బలపరిచిన ఆరు గ్యారెంటీలను వివరిస్తూ వంద రోజుల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన పనులను వివరించారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న గ్యారెంటీలను గడపగడపకు తీసుకువెళ్లాలని కోరారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు అందరం కలిసికట్టుగా పనిచేసే రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మిర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మెంబర్ మాజీ మెంబర్ రవి నాయక్, మిర్పేట్ మాజీ సర్పంచ్ పల్లె పాండు గౌడ్, మహిళా నాయకురాలు అమృత నాయుడు, రజిత, ఎల్లమ్మ, లక్ష్మి, సంధ్యా, రేణుక, స్వామి నాయక్, బాలకృష్ణ గౌడ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# అమూల్యమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి

కొందుర్గు ఏపిఎమ్ జయ



ప్రతిజ్ఞ చేస్తున్న మహిళ సంఘాల మహిళలు

కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 03) : మహిళలు తమ అమూల్యమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎపిఎమ్ జయ,డిపిఎమ్ నిర్మల అన్నారు. బుదవారం కొందుర్గు మండల కేంద్రం మహిళ సమాఖ్య భవనం ముందు మహిళ సంఘాల మహిళలు మానవహారం నిలబడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళలందరము ఐకమత్యంగా ఉండి ప్రాథమిక హక్కులలో ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని వివరించారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు. విద్యార్థుల ఏకరూప దుస్తులు కుట్టాడానికి మహిళ సంఘాల మహిళలు 21మంది ముందుకు వచ్చినట్లు ఎపిఎమ్ వివరించారు. ఈ కార్యక్రమంలో వివిద గ్రామాల మహిళలు పాల్గోన్నారు.

## అనారోగ్యంతో మాజీ వైస్ ఎంపీపీ రామారావు దేశ్‌ముక్ మృతి


(ఫైల్ ఫోటో)

యాలాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 03): మండల పరిధిలోని జుంటుపల్లి గ్రామానికి చెందిన యాలాల మాజీ వైస్ ఎంపీపీ రామారావు, రామస్వామి దేవాలయం మాజీ చేర్మెన్ అనారోగ్యం కారణంతో హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రి చికిత్స అందుతూ మృతి చెందారు. జిల్లా నాయకులు,సర్పంచ్‌లు, గ్రామస్తులు, తోటి మిత్రులు ఆయన మరణ వార్త విని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. నేడు సొంత గ్రామమైన జుంటుపల్లి గ్రామంలో అంత్యక్రియలు జరుగుతాయి.

## ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లకు సర్టిఫికెట్ల ప్రధానం

### అందజేసిన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం మనోజ్ రెడ్డి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గత నెల మూడవ తేదీన జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో స్వచ్చందంగా సేవలందించిన 75 మంది వాలంటీర్లకు ప్రోత్సాహ సర్టిఫికెట్లను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం మనోజ్ రెడ్డి అందజేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో కాచిగూడ , బద్రుక కామర్స్ మరియు ఆర్ట్స్ విద్యార్థులకు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ... చదువుకునే వయస్సులోనే సమాజ హిత కార్యక్రమాల్లో పాల్గొనాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. చదువుతోపాటు సామాజిక బాధ్యత కూడా ఉండాలని అన్నారు. విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శిక్షణలో భాగంగా పల్స్ పోలియో కార్యక్రమంలో స్వచ్చందంగా పాల్గొని వైద్యులకు సహకారంగా నిలవడం హర్షించదగిన విషయం అన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగిన సమాజం పట్ల ప్రతి ఒక్కరికి కనీస బాధ్యత ఉండాలని, అప్పుడే సమాజంలో అన్ని వర్గాలు ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. ఎన్ఎస్ఎస్ అనేది చదువుకునే దశలో విద్యార్థులకు సమాజం పట్ల బాధ్యతతో ఉండాలని గుర్తు చేస్తుందని అన్నారు. ఎన్ఎస్ఎస్ ,ఎన్సిసి వంటి క్యాంపులను విద్యార్థులు ఉపయోగించుకోవాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఇ వి సి ఎం శాస్త్రి ,డాక్టర్ కె మమత, ఏఎన్ఎం సుహాసిని, రాధా , ఆశ కార్యకర్త అమరావతి ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వసూళ్లలో అగ్రస్థానంలో నిలిచిన బిల్ కలెక్టర్లకు సన్మానం



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ : జి.హెచ్.యం.సి కమీషనర్ రోనాల్డ్ రోస్ బంజారా భవన్, బంజారా హిల్స్ యందు జోనల్ కమీషనర్లతో, డిప్యూటీ కమీషనర్లతో, సహాయక మున్సిపల్ కమీషనర్లతో, వాల్యుయేషన్ ఆఫీసర్లులతో, టాక్స్ ఇన్స్పెక్టర్స్ లతో మరియు బిల్ కలెక్టర్లతో ఆర్థిక సంవత్సరం 2023 – 2024 ఆస్తి పన్ను వసూళ్ల మరియు ఎర్లీ బర్డ్ స్కీం వసూళ్ల పై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆర్థిక సంవత్సరం 2023 – 2024 ఆస్తి పన్ను వసూళ్ల అగ్రస్థానం లో నిలిచిన డి. అర్చన, బిల్ కలెక్టర్, డాకెట్ నెంబర్.312 (బి.ఎన్. రెడ్డి నగర్) మరియు శ్రీ. ఎం. శివరాజ్, బిల్ కలెక్టర్, డాకెట్ నెంబర్.308 (హయత్ నగర్) లను శ్రీ. రోనాల్డ్ రోస్ కమీషనర్, జి.హెచ్.యం.సి గారు అభినందించడం జరిగింది మరియు సన్మానించి ప్రశంస పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమీషనర్ తిపర్తి యాదయ్య, వాల్యూవేషన్ అధికారి గద్దం శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ సీజ్

### ● ఎస్ఐ విఠల్ రెడ్డి వెల్లడి


సీజ్ అయిన ట్రాక్టర్లు

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 03): కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వీరిశెట్టిపల్లి గ్రామ చివరలో అంజాల రాత్రి రెండు గంటల సమయంలో అక్రమ ఇసుక తరలిస్తున్నట్లు తెలుసుకున్న పోలీసు బీట్ అధికారులు రెండు ట్రాక్టర్లను స్వీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ విటల్ రెడ్డి పేర్కొన్నారు.

## ట్యాంక్ బండ్‌పై దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :నూటికి 90 శాతం జనాభా ఉన్న బహుజన కులాల త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రమని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో వేల మంది బడుగు బలహీన వర్గాలు బలిదానం చేస్తే సాధించిన తెలంగాణ, పిడికెడు శాతం లేని అగ్రకులాలకు వేలుబడిగా మారిందని, దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ లందరూ సామాజిక తెలంగాణ సాధన లక్ష్యంగా మరో పోరాటానికి సిద్ధం కావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు . బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మా ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, తొలి అమరవీరులు దొడ్డి కొమరయ్య 97వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ విముక్తి కోసం, వెట్టి చాకిరి నిర్మూలనకోసం, సమ సమాజ స్థాపనకే, భూమి, భుక్తి, విముక్తి కోసం నాలుగు వేల మంది అమరవీరులైతే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరవీరులు దొడ్డి కొమరయ్య కె దక్కిందని ఆయన అన్నారు. కొమురయ్య ఆశయ సాధన కోసం బడుగు బలహీన వర్గాలు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు .ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి మొదలుకొని తొలిదశ, మలిదశ తెలంగాణ పోరాటాల్లో సబ్బండ కులాల వారే ముందుండి పోరాడారని అనేక త్యాగాలు, బలి దానాలు చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. బలిదానాలు బడుగులు చేస్తే ముఖ్యమంత్రి పీఠాలు, పరిపాలన పగ్గాలు మాత్రం పిడికెడు శాతం లేని అగ్రకులాలు దక్కాయన్నారు.వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని దొరలు, పటేళ్లు పంచుకుని పరిపాలిస్తున్నారని ఆయన అన్నారు, దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో బీసీ ఎస్సీ ఎస్టీలు రాజ్యాధికారాన్ని సాధించాలని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బహుజన మహనీయులైన దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న, ప్రొఫెసర్ జయశంకర్, మారోజు వీరన్న, కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహాలను ట్యాంక్ బండ్ పై నెలకొల్పాలని ఆయన డిమాండ్ చేశారు బీసీ మహనీయులపై ప్రభుత్వాలు వివక్షత చూపిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, గౌడ సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ ఏ కులాల అధ్యక్షులు ప్రొఫెసర్ బాగయ్య, ముదిరాజ్ సంగం రాష్ట్ర అధ్యక్షులు పిట్ల నగేష్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ బీసీ జన సేన రాష్ట్ర అధ్యక్షులు సింగం నగేష్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూదాని సదానందం, కార్యదర్శి జాజుల లింగం, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్, నాయకులు గణం నరసింహ, నరసింహనాయక్, పానుగంటి విజయ్, సిద్ధాంతం శ్యామల, దేవిక, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## డ్యూటీకి వెళ్లి కాలువలో శవమయ్యాడు

### పహడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఘటన



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్03):ఓ వ్యక్తి డ్యూటీ కి వెళ్లి కాలువలో శవమై కనిపించాడు. ఈ ఘటన పహడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.వ మహేశ్వరం మండలం,తుక్కుగూడ గ్రామానికి చెందిన ముడవత్ శ్రీను అతని తమ్ముడు ముడవత్ అనిల్( 21) ఎస్టి లంబాడ.అతను కళాజ్యోతి కంపెనీలో కొన్ని రోజులుగా ప్యాకింగ్ వర్కర్ గా పని చేస్తున్నాడు. గత నెల 31న రాత్రి తన స్నేహితుడు తరుణ్ తో కలిసి కళాజ్యోతికి డ్యూటీకి వెళ్లి మరుసటి రోజు ఉదయం ఇంటికి తిరిగి రాలేదు.అతని గురించి అతని అన్న ముడవత్ శ్రీను కంపెనీకి వెళ్లి తన సోదరుడి గురించి సహోద్యోగిని అడిగాడు.అతని సోదరుడు అనిల్, గత నెల 31న రాత్రి 9:30 గంటలకు డ్యూటీ కి వచ్చాడని, తర్వాత రాత్రి 11:30 గంటలకు అతను తాగిన స్థితిలో ఉన్నాడని బయటికి వెళ్తున్నానని చెప్పి, తిరిగి రాలేదని అన్నాడు.అదే రోజు కంపెనీ వ్యక్తులు అతని సోదరుడు యొక్క ఫోన్ ని శ్రీనుకు అందజేశారు.అయితే ఈ నెల 03న తుక్కుగూడ ఆవరణలో తన సోదరుని గురించి ఉదయం 10 గంటలకు కళాజ్యోతి కంపెనీకి చెందిన సెక్యూరిటీ గార్డ్ తక్కెళ్ళ రాజు, అతని సోదరుడి మృతదేహం తుక్కుగూడ,ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు, కళాజ్యోతి కంపెనీ సమీపంలోని నీటి కాలువలో కనిపించిందని ముడవత్ శ్రీనుకు ఫోన్ లో సమాచారం అందించారు. అతను వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని చూడగా అతని సోదరుడి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉంది.దీంతో ముడవత్ శ్రీను,అతని తమ్ముడు అనిల్ ని హత్య చేసింది కళాజ్యోతి కంపెనీ యాజమాన్యం అయి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ,తగు చర్యలు తీసుకోవాలని పహాడి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

### ▶▶ వడదెబ్బ తగలకుండా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు సప్లై చేయాలి కూలీలకు వాటర్ సప్లై చేయాలి ▶▶ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పెరుమండ్ల అంజయ్య డిమాండ్



యాచారం మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 03): ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పెరుమండ్ల అంజయ్య డిమాండ్ చేశారు. బుధవారం అనంతరం మండల పరిధిలో నందివనపర్తి గ్రామంలో ఉపాధి కూలీల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ ద్వారా వాటర్ సప్లై చేయాలని పై అధికారులు చెప్పిన మాట వినకపోవడం గ్రామపంచాయతీ అధికారులను తప్పుపడతారు. వెంటనే వాటర్ సప్లై చేయాలి. వడదెబ్బ తగలకుండా.. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు సప్లై చేయాలి అని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీరం చేసిందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని ఓటుతో బుద్ధి చెప్పాలని కూలీలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఎన్నారైలు మద్దతు

### - అమెరికాలోని వివిధ నగరాలలో కార్ల ర్యాలీ

హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి (కేవీఆర్)కి మద్దతుగా అమెరికాలోని వివిధ నగరాలలో కార్ల ర్యాలీ నిర్వహించారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాలు, చేవెళ్లకు చెందిన ఎన్నారైలు వివిధ కార్యక్రమాలు చేస్తున్నారు. అందులో భాగంగా న్యూజెర్సీలోని ఎడిసన్ వంటి నగరాల్లో కేవీఆర్ కు మద్దతుగా తమ కుటుంబాలతో కలిసి భారీ కార్ ర్యాలీ చేశారు. టెక్సాస్‌లోని ఇర్వింగ్, ఆస్టిన్, కాలిఫోర్నియాలోని బే ఏరియాలో కూడా జరిగాయి. కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం సాధించేందుకు ఎన్నారైలు తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, ఇరుగుపొరుగు వారికి ఓటింగ్ నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఓటు ప్రాధాన్యతను అందరికి తెలియజేస్తున్నారు.